www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ను చిత్తుచిత్తుగా ఓడిద్దాం.


3


హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 201 శుక్రవారం 13 - 12 - 2024 ఎడిటర్ : పి. జయరాం పేజీలు : 8 వెల : 4

- వచ్చే వారమే పార్లమెంటు ముందుకు రెండు బిల్లులు
- పార్లమెంటరీ కమిటీకి సిఫారసు చేసే అవకాశం
- లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభలకు ఒకేసారి ఎలక్షన్స్
- జమిలిని సమర్థిస్తున్న ఎన్డీఏ, వ్యతిరేకిస్తున్న ప్రతిపక్షాలు




# జమిలికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం

తొలిఅడుగు, న్యూఢిల్లీ : దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణ దిశగా మరో కీలక అడుగు పడింది. 'ఒకే దేశం, ఒకే ఎన్నిక' నిర్వహించేందుకు వీలుగా రెండు బిల్లులకు గురువారం ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. వచ్చే వారమే ఈ ముసాయిదా బిల్లులను పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తున్నది. వీటిపై విస్తృత సంప్రదింపులు జరపాలని కేంద్రం భావిస్తున్నది. ఈ మేరకు పార్లమెంటరీ కమిటీకి బిల్లులను 2




**– 18 సవరణలు, చేరికలతోనే సాధ్యం**


దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలంటే చాలా రాష్ట్రాలు చట్టసభలను గడువు కంటే ముందే రద్దుచేయాల్సి ఉంటుంది. మరికొన్నింటి కాలవ్యవధిని పొడిగించాల్సిన అవసరమూ ఉండొచ్చు. జమిలి ఎన్నికలను నిర్వహించాలంటే దానికి సంబంధించిన బిల్లు తొలుత పార్లమెంట్ ఆమోదం పొందాల్సి ఉంటుంది. జమిలి నిర్వహణకు రాజ్యాంగంలో మూడు కొత్త అధికరణలు చేర్చడంతో పాటు ప్రస్తుతం ఉన్న అధికరణల్లో 12 కొత్త సబ్ క్లాజ్‌లను చేర్చాల్సి ఉంటుందని, అసెంబ్లీలు కలిగిన కేంద్రపాలిత ప్రాంతాలకు సంబంధించిన మూడు చట్టాలను మార్చాల్సి ఉంటుందని రామ్‌నాథ్ కోవింద్ కమిటీ సిఫారసు చేసింది.

## ప్రార్థనా స్థలాల సర్వేలపై కీలక ఆదేశాలు



తొలిఅడుగు, న్యూఢిల్లీ : 1991 నాటి ప్రార్థనా స్థలాల చట్టంపై ఇవాళ సుప్రీంకోర్టులో వాదనలు జరిగాయి. ప్రార్థనా స్థలాల వద్ద సర్వేలు నిలిపివేయాలని, ఆ స్థలాలపై కొత్త కేసులను స్వీకరించరాదు అని దేశంలోని ట్రయల్ కోర్టులకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ప్రార్థనా స్థలాల చట్టానికి లింకున్న కేసులపై 2

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్



తొలిఅడుగు, ఛత్తీస్‌గడ్ : ఛత్తీస్‌గఢ్ అటవీ ప్రాంతంలో మరోసారి కాల్పుల మోత మోగింది. దంతెవాడ జిల్లాలో గురువారం భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతాబలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఘటనా 2

## కేంద్ర మంత్రితో రేవంత్ రెడ్డి భేటీ



తొలిఅడుగు డెస్క్ : కేంద్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరితో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమావేశం అయ్యారు. రాష్ట్రంలోని రోడ్ల అభివృద్ధి గురించి మాట్లాడారు. గంటకు పైగా గడ్కరీతో తెలంగాణ రోడ్ల అభివృద్ధి గురించి చర్చించారు. జనవరిలో జరగబోయే రీజనల్ రింగ్ 2

## మోహన్‌బాబుపై హత్యాయత్నం కేసు



తొలిఅడుగు, హైదరాబాద్ : సినీనటుడు మంచు మోహన్‌బాబుపై హత్యాయత్నం కేసు నమోదైంది. జల్‌పల్లిలోని మోహన్‌బాబు ఇంటి ఆవరణలో మీడియా ప్రతినిధిపై దాడి కేసులో పహాడీషరీఫ్ పోలీసులు కేసు నమోదు చేశారు. బుధవారమే మోహన్‌బాబుపై కేసు నమోదైనప్పటికీ న్యాయసలహాలు తీసుకున్న పోలీసులు గురువారం బీఎన్ఎస్ 109 హత్యాయత్నం సెక్షన్ జోడించారు. ఇప్పటికే మనోజ్‌పై దాడి కేసులో 2

## అత్యంత సంపన్న వ్యక్తిగా రికార్డు



తొలిఅడుగు, న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ విజయం.. అమెరికన్ టైకూన్, టెస్లా సీఈవో ఎలాన్ మస్క్‌కు బాగా కలిసొచ్చింది. ట్రంప్ విజయంతో మస్క్ సంపద అమాంతం పెరిగింది. దీంతో ఆయన తాజాగా ఓ సరికొత్త రికార్డు సృష్టించాడు. వ్యక్తిగత సందప పరంగా మస్క్ ఏకంగా 400 బిలియన్ డాలర్ల క్లబ్‌లోకి చేరారు. తద్వారా ప్రపంచంలోనే తొలిసారి ఈ రికార్డు నెలకొల్పిన వ్యక్తిగా నిలిచారు. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ సూచీ నివేదిక ప్రకారం.. స్పేస్‌ఎక్స్‌లోని అంతర్గత వాటా విక్రయంతో మస్క్ సంపద దాదాపు 50 బిలియన్ డాలర్లు పెరిగింది. దీంతో ఆయన మొత్తం నికర విలువ 439.2 బిలియన్ డాలర్లకు 2

## పోస్టులపై సంచలన నిర్ణయం



తొలిఅడుగు, అమరావతి : సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టుల నిరోధానికి తీసుకోవాల్సిన చర్యలపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్యాబినెట్ సబ్ కమిటీని వేశారు. విద్యాశాఖ మంత్రి లోకేశ్ ఆధ్వర్యంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్, హెూంమంత్రి అనితతో క్యాబినెట్ సబ్ కమిటీ వేస్తూ సీఎం ఆదేశాలు జారీ చేశారు. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెరిగిపోయాయని, ఇంట్లో ఉన్న ఆడవారిని సైతం వదలకుండా పోస్టులు పెడుతున్నారని 2

## ఆ కేసులు వాపస్ తీసుకోవాలి


2

తొలిఅడుగు, నందినగర్: లగచర్ల విషయంలో రేవంత్ రెడ్డి తన కిరీటం పడిపోయినట్లు వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,

## సర్వేలపై కీలక ఆదేశాలు

మొదటిపేజీ తరువాయి చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం వాదనలు జరిపింది. మతపరమైన ప్రదేశాలకు చెందిన అంశాల్లో ఆదేశాలు ఇవ్వడం ఆపివేయాలని సుప్రీంకోర్టు తన తీర్పులో తెలిపింది. ప్రార్థనా స్థలాలపై ఉన్న పెండింగ్ కేసుల విషయంలో కూడా సుప్రీంకోర్టు ఆదేశాలిచ్చింది. కోర్టులు ఆ కేసుల్లో ఎటువంటి నిర్ణయాలు తీసుకోవద్దు అని చెప్పింది. సుప్రీం ఇచ్చిన తాజా ఆదేశాలను హిందువుల తరపున వాదిస్తున్న అనేక మంది లాయర్లు వ్యతిరేకించారు. తమ వాదనలు వినకుండా ఆదేశాలు ఇవ్వొద్దు అని కోరారు. ప్రార్థనా స్థలాల అంశంపై రిప్లై ఇవ్వాలని కేంద్రానికి నాలుగు వారాల సమయం ఇచ్చింది కోర్టు. ఇక ఇలాంటి కేసుల్లో పార్టీలుగా ఉన్నవారికి అదనంగా మరో నాలుగు వారాల సమయాన్ని కేటాయించింది. ప్రార్థనా స్థలాల చట్టంలోని 2,3, 4 సెక్షన్లను తొలగించాలని అశ్విని ఉపాధ్యాయ కోరారు. మధుర శ్రీకృష్ణ జన్మభూమి కేసు తమ వద్ద పెండింగ్‌లో ఉన్నట్లు సుప్రీంకోర్టు తెలిపింది.

## అత్యంత సంపన్న వ్యక్తిగా రికార్డు

మొదటిపేజీ తరువాయి చేరుకుంది. ప్రపంచంలో ఇప్పటి వరకు ఎవరూ కూడా 400 బిలియన్ డాలర్ల క్లబ్‌లోకి చేరిన దాఖలాలు లేవు. ఇప్పుడు ఆ ఘనత సాధించిన ఏకైక వ్యక్తిగా మస్క్ చరిత్ర సృష్టించారు. 2022లో మస్క్ సంపద 200 బిలియన్ డాలర్ల కంటే దిగువకు పడిపోయింది. అయితే, ఇటీవలే జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాలతో అంతా మారిపోయింది. ఈ ఎన్నికల్లో ట్రంప్ విజయం మస్క్‌కు బూస్ట్ ఇచ్చిందనే చెప్పాలి. ట్రంప్ విజయం సాధించినప్పటి నుంచి మస్క్ నికర విలువ పెరుగుతూ వస్తోంది. అధ్యక్ష ఎన్నికల ఫలితాల తర్వాత నుంచి ఇప్పటి వరకు టెస్లా షేర్లు ఏకంగా 65 శాతం పెరగడం విశేషం. ఇక మస్క్‌కు చెందిన ఆర్టిఫిషియల్ స్టార్టప్ ఎక్స్‌ఏఐ గత మే నుంచి నిధుల సేకరణ ప్రారంభించింది. దీంతో దాని విలువ రెండింతలై 50 బిలియన్ డాలర్లకు చేరింది. నిన్న స్పేస్‌ఎక్స్ దాని పెట్టుబడి దారులు ఒక ఒప్పందం కుదుర్చుకున్నారు. 1.25 బిలియన్ డాలర్ల విలువగల షేర్లను స్పేస్‌ఎక్స్ ఉద్యోగులు, కంపెనీ ఇన్‌సైడర్ నుంచి కొనుగోలు చేసేందుకు ఒప్పందం చేసుకున్నారు. దీంతో స్పేస్‌ఎక్స్ 350 బిలియన్ డాలర్ల విలువకు చేరింది. ఫలితంగా ప్రపంచంలోనే అత్యంత విలువైన ప్రైవేట్ స్టార్టప్‌గా స్పేస్‌ఎక్స్ రికార్డు నెలకొల్పింది.

## కేంద్ర మంత్రితో రేవంత్ రెడ్డి భేటీ



రోడ్డు శంకుస్థాపన ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా కేంద్ర మంత్రిని సీఎం రేవంత్, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆహ్వానించారు. ఈ మేరకు సమావేశం వివరాలను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. రీజనల్ రింగ్ రోడ్డుకు కేంద్రం టెక్నికల్ అనుమతులు ఇవ్వాల్సి ఉంది. ఈ నేపథ్యంలో డిసెంబర్ 20న జరగబోయే ప్రాజెక్టు అప్రూవల్ కమిటీ మీటింగ్‌లో రీజనల్ రింగ్ రోడ్డుకు అనుమతులు ఇవ్వాలని కోరినట్టు మంత్రి వెల్లడించారు. కల్వకుర్తి నుంచి శ్రీశైలం వరకు ఎలివేటెడ్ కారిడార్ ప్రతిపాదనలు కేంద్రమంత్రికి ఇచ్చామని, దానికి ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. అలాగే హైదరాబాద్ – విజయవాడ ఆరు లైన్ల రహదారిని జీఎంఆర్ సంస్థ పూర్తి చేయలేదు కాబట్టి మరోసారి టెండర్లు పిలవడం గురించి కేంద్రమంత్రితో చర్చించామన్నారు. ఇక, పెండింగ్ రోడ్డు ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలని కోరినట్టు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న 16 రోడ్లకు సంబంధించి రూ. 3200 కోట్లు కేంద్రం నుంచి రావాల్సి ఉందని, త్వరలోనే వాటి డీపీఆర్‌లను కేంద్రానికి ఇస్తామని మంత్రి తెలిపారు. కాగా, అంతకుముందే తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కూడా సీఎం కలిశారు. రీజనల్ రింగ్ రోడ్డు, మెట్రో రైలు ప్రాజెక్టుకు సంబంధించిన నిధుల కోసం కేంద్ర పెద్దలపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. అలాగే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో కూడా సీఎం సమావేశమయ్యారు. విద్యా రంగానికి సంబంధించిన పలు అంశాల గురించి ఆయనతో మాట్లాడారు.

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

స్థలంలో భారీగా ఆయుధాలను భద్రతా బలగాలను స్వాధీనం చేసుకున్నారు. దంతెవాడ, నారాయణపూర్ జిల్లాల సరిహద్దు అటవీప్రాంతంలో ఈరోజు ఆపరేషన్ జరిగింది. అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో ఈ ఎదురుకాల్పులు జరిగాయి. బస్తర్ పరిధిలో 4 జిల్లాల భద్రతా బలగాలు కూంబింగ్‌కు వెళ్లగా.. వారికి మావోయిస్టులు తారసపడ్డారు. దీంతో ఈరోజు తెల్లవారుజాము 3 గంటల నుంచి ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి. కూంబింగ్‌లో డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, సీఆర్‌పీఎఫ్ బలగాలు పాల్గొన్నాయి. కాగా.. దేశం నుంచి మావోయిస్టులను ఏరివేయాలని కేంద్రహోంమంత్రి అమిత్‌షా చాలా పట్టుదలతో ఉన్నారు. 2026, మార్చి 31 నాటికి ఆపరేషన్ ఖగార్‌లో భాగంగా ఈ దేశంలో మావోయిస్టు పార్టీ ఉండకూడదన్న అమిత్ షా డెడ్‌లైన్‌తో భద్రతాబలగాలు పెద్దఎత్తున వరుస ఎన్‌కౌంటర్‌లు చేస్తున్నారు. వరుస ఎన్‌కౌంటర్‌లతో ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం యుద్ధ భూమిగా మారింది. ముఖ్యంగా దేశవ్యాప్తంగా గతంలో 18 రాష్ట్రాల్లో ప్రభావం ఉన్న మావోయిస్టులు ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంకే పరిమితమయ్యారు. మావోయిస్టులకు కంచుకోటగా ఉన్న అబూజ్‌మడ్ అటవీ ప్రాంతం టార్గెట్‌గా భద్రతా బలగాలు అడుగులు వేస్తున్నాయి. సుమారు లక్షల మంది పారామిలటరీ బలగాలు వరుస ఎన్‌కౌంటర్‌లకు దిగుతున్నారు. దీంతో తెలంగాణ– ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో హైఅలర్ట్ వాతావరణం నెలకొంది. ఛత్తీస్‌గఢ్‌లో తీవ్ర అణచివేత ధోరణి ఉండటంతో మావోయిస్టులు తెలంగాణలోకి వచ్చే అవకాశాలు ఉన్నాయన్న నిఘా వర్గాల సమాచారంతో తెలంగాణ సరిహద్దుల్లో ఆ రాష్ట్ర పోలీసులు అప్రమత్తమయ్యారు. అయితే వరుస ఎన్‌కౌంటర్‌లు మావోయిస్టులకు కోలుకోలేని దెబ్బగా చెప్పుకొచ్చారు. కరోనా సమయంలో అగ్రనేతలు నేలరాలగా, తాజాగా జరుగుతున్న వరుస ఎన్‌కౌంటర్లలో అనేక మంది మావోయిస్టు ముఖ్యనాయకులు ప్రాణాలు కోల్పోయారు.

## పోస్టులపై సంచలన నిర్ణయం

మొదటిపేజీ తరువాయి జిల్లా కలెక్టర్ల సమావేశంలో సీఎం దృష్టికి మంత్రి నాదెండ్ల తీసుకెళ్లారు. మంత్రులు, ఎమ్మెల్యేలతో సహా ఎవ్వరినీ వదిలిపెట్టడం లేదని నాదెండ్ల చెప్పారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవరించాలని, మనం తీసుకునే చర్యలు దేశానికే ఆదర్శం కావాలని చంద్రబాబుని కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు సబ్ కమిటీ ఏర్పాటు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. "నేరస్థులు రాజకీయ నాయకుల ముసుగులో బెదిరింపులకు దిగుతున్నారు. సామాజిక మాధ్యమాల్లో అసభ్యకరమైన పోస్టులు పెడుతున్న పరిస్థితి ఏపీలో ఉంది. బ్రహ్మకుమారీస్ లాంటి సంస్థలపైనా అసభ్యకర పోస్టులు పెడుతున్నారు. సామాజిక మాధ్యమాల నియంత్రణకు క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేస్తున్నా. సైబర్ సెక్యూరిటీ విభాగం చాలా పటిష్టంగా ఉండాలి. సైబర్ మోసాలు, టెక్నాలజీపై అవగాహన ఉన్న వారికి దీన్ని అప్పగించాలి. నేరస్థులు రాజకీయం ముసుగులో ఉంటూ ట్రెండ్‌గా మారారు. సైబర్ క్రిమినల్స్‌కు అడ్డుకట్ట వేయాలంటే పోలీసులూ కొత్త పరిజ్ఞానం ఉపయోగించాలి. కొన్ని కేసుల దర్యాప్తు విషయాలను బహిర్గతం చేయడం ద్వారా ప్రజల్లోనూ అవగాహన పెంచాలి. కొత్త తరహా నేరాలను ప్రత్యేకంగానే డీల్ చేయాల్సిన అవసరం ఉంది. సంప్రదాయ నేరాలతోపాటు డిజిటల్ నేరాలను దర్యాప్తు చేసేందుకు బృందాలు ఏర్పాటు చేయాలి. పోలీసుల్లోనే సాంకేతిక నిపుణులు ఉండాలి లేదంటే బయట నుంచి నిపుణుల్ని తీసుకువచ్చి కేసులు పరిష్కరించాలి.

## ఆ కేసులు వాపస్ తీసుకోవాలి

మొదటిపేజీ తరువాయి మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు విమర్శించారు. బేషజానికి పోకుండా లగచర్ల కేసులు ఎత్తేసి.. రైతులను విడుదల చేయాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. ఇవాళ( గురువారం) నందినగర్‌లోని తన నివాసంలో మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ఈగోకు పోవటంతో.. గిరిజన రైతుల ప్రాణాలకు మీదకొచ్చిందని అన్నారు. జైల్లో ఉన్న హీర్యానాయక్‌కు గుండెపోటు వస్తే.. కుటుంబ సభ్యులకు తెలియనీయకుండా ఉంచటం దారుణమని అన్నారు. గుండెపోటు వచ్చిన వ్యక్తిని అంబులెన్స్‌లో తీసుకురాకుండా.. బేడీలు వేసి ఆస్పత్రికి తీసుకురావటం అమానవీయమని చెప్పారు. తీవ్రవాదులకు మాత్రమే బేడీలు వేయాలన్న నిబంధన ఉందని.. రైతులకు కాదని ఆవేదన వ్యక్తం చేశారు. బేడీల అంశాన్ని గవర్నర్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పరిగణలోకి తీసుకోవాలని తెలిపారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ జోక్యం చేసుకుని .. కేసులు వాపస్ తీసుకునేలా రేవంత్‌రెడ్డిను మందలించాలని అన్నారు. లగచర్ల రైతులు జైల్లో మగ్గుతుంటే.. రేవంత్ జైపూర్ విందులు, వినోదాల్లో మునుగుతున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి ప్రెస్టేజ్‌కి పోయి పట్నం నరేందర్ రెడ్డిని అరెస్ట్ చేయించారని మండిపడ్డారు. అదానీ, అల్లుడు కోసం పేదల భూములను రేవంత్ రెడ్డి గుంజుకుంటున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి అనే అహంకారితో గిరిజన, దళిత రైతులు నెల రోజుల నుంచి జైల్లో మగ్గుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.హీర్యానాయక్ , రాఘవేంద్ర, బసప్పకు అనే రైతుల ఆరోగ్యం క్షీణిస్తోందన్నారు. తనమీద దాడి జరగలేదని స్థానిక కలెక్టర్ హుందాగా వ్యవహరించారని చెప్పారు. రైతుల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని స్వయంగా కలెక్టర్ దాడి జరగలేదని చెబుతున్నారని అన్నారు. లగచర్ల రైతులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం మానవీయకోణంలో నిర్ణయం తీసుకోవాలని కేటీఆర్ తెలిపారు.

## జమిలికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం

మొదటిపేజీ తరువాయి సిఫారసు చేయనున్నట్టు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ కమిటీ ద్వారానే వివిధ రాష్ట్రాల అసెంబ్లీ స్పీకర్లతోనూ సంప్రదింపులు జరపాలని కేంద్రం భావిస్తున్నది. కాగా, జమిలి ఎన్నికల నిర్వహణ కోసం కేంద్ర ప్రభుత్వం రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఉన్నత స్థాయి కమిటీ వేసిన సంగతి తెలిసిందే. ఈ కమిటీ మార్చిలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు నివేదికను సమర్పించగా, సెప్టెంబర్‌లో క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్‌సభకు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలను నిర్వహించడమే జమిలి ఎన్నికల ప్రధాన ఉద్దేశం.వాస్తవానికి మన దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణ కొత్తదేమీ కాదు. 1952లో తొలి సాధారణ ఎన్నికలు మొదలుకొని, 1967 వరకు లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు చాలావరకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే అనంతర కాలంలో సుస్థిర ప్రభుత్వాలు ఏర్పడకపోవడం, గడువుకు ముందే పలు రాష్ట్రాల శాసనసభలను బర్తరఫ్ చేయడం తదితర కారణాలతో జమిలి ఎన్నికలు పట్టాలు తప్పాయి. దీంతో లోక్‌సభ, అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు జరుపడం మొదలైంది.

– సమాఖ్య స్ఫూర్తికి వ్యతిరేకం: ప్రతిపక్షాలు

జమిలి ఎన్నికలు రాజ్యాంగవిరుద్ధమని, సమాఖ్యస్ఫూర్తికి వ్యతిరేకమని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పేర్కొన్నారు. ఈ బిల్లులను వ్యతిరేకిస్తామని ఆమె ప్రకటించారు. జమిలి నిర్వహణకు సరిపోయే బలగాలు, సదుపాయాలు దేశంలో ఉంటే జమ్ము కశ్మీర్, హర్యానా ఎన్నికలతో పాటు మహారాష్ట్ర, జార?ండ్‌కు ఒకేసారి ఎందుకు ఎన్నికలు జరపలేదని శివసేన(యూబీటీ) ఎంపీ అనిల్ దేశాయ్ ప్రశ్నించారు. తమతో పాటు ప్రతిపక్ష పార్టీలన్నీ జమిలి ఎన్నికలను వ్యతిరేకిస్తున్నట్టు కాంగ్రెస్ ఎంపీ కే సురేశ్ పేర్కొన్నారు. డీఎంకే, ఆమ్ ఆద్మీ పార్టీలు సైతం జమిలిని వ్యతిరేకించాయి. బీజేపీ, ఎన్డీఏ పక్ష పార్టీలు మాత్రం స్వాగతించాయి. జమిలితో ఎన్నికల వ్యయం తగ్గుతుందని పేర్కొన్నాయి.

## మోహన్‌బాబుపై హత్యాయత్నం కేసు


మోహన్‌బాబు మేనేజర్ కిరణ్‌ను అరెస్ట్ చేశారు. మరోవైపు అనారోగ్యంతో గచ్చిబౌలి కాంటినెంటల్ దవాఖానాలో చికిత్స పొందిన మోహన్‌బాబు గురువారం డిశ్చార్జ్ అయ్యారు. అనంతరం రెండో ఆడియో విడుదల చేశారు. మీడియా ప్రతినిధిపై దాడికి సంబంధించి అభిప్రాయాలు పంచుకున్నారు.

– మీడియా ప్రతినిధా.. పగవాడా? : మోహన్‌బాబు

మీడియా ప్రతినిధిపై ఉద్దేశపూర్వకంగా దాడి చేయలేదు. నాలుగు రోజులుగా మీడియా మిత్రులు వ్యాన్స్ పెట్టుకుని మా ఇంటివద్దే ఉన్నారు. నా కుటుంబ సమస్యను నేను పరిష్కరించుకుంటానని మంగళవారం చెప్పాను. రాత్రి వేళల్లో గేట్లు తీసుకుని, అనుమతి లేకుండా నా ఇంట్లోకి రావడం ఏంటి? వచ్చిన వాళ్లంతా మీడియా సోదరులా? చేతిలో మైక్ పట్టుకుని పగవాళ్లు ఎవరైనా వచ్చారా? అని నాకు డౌట్ ఉంది. మైక్ తీసుకొచ్చి నోటి దగ్గర పెట్టారు. అది కంటి కింద తగిలింది. చీకట్లో ఘర్షణ జరిగింది. మీడియా ప్రతినిధికి దెబ్బ తగలడం బాధగా ఉంది. మీడియా మిత్రుడిని కొట్టడం తప్పే. కానీ ఏ పరిస్థితుల్లో కొట్టానోనేది ఆలోచించండి

# జర్నలిస్ట్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**– అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు జేరిపోతులపెద్ద లక్ష్మణ్**




తొలి అడుగు, చిన్నకోడూరు, డిసెంబర్ 12 : జర్నలిస్ట్ పై దాడి చేసిన నటుడు బాబు మోహన్ తన అనుచరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలనిఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు జేరిపోతుల పెద్ద లక్ష్మణ్ మాట్లాడుతూ కవరేజ్ కి వెళ్ళిన టీవీ9 జర్నలిస్టు కెమెరామెన్ పై నటుడు బాబు మోహన్ తన అనుచరులపై దాడి చేయడం సరికాదు. వెంటనే వాళ్లపై చర్యలు తీసుకోవాలి సినిమాలోని విలన్ కాదు నిజజీవితంలో సైతం విలనే పద్మభూషణం అవార్డు గ్రహీత సైతం వెంటనే రద్దు చేయాలి. లేని పక్షాన దళితు సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.

# రిటైల్ ద్రవ్యోల్బణంలో కాసింత రిలీఫ్..

తొలి అడుగు, డెస్క్ : అక్టోబర్ నెలతో పోలిస్తే నవంబర్ నెలలో రిటైల్ ద్రవ్యోల్బణం కాస్త రిలీఫ్ ఇచ్చింది. అక్టోబర్‌లో 6.21 శాతంగా ఉన్న చిల్లర ద్రవ్యోల్బణం.. నవంబర్ నెలలో 5.48 శాతానికి దిగి వచ్చింది. ఆహార వస్తువులు, ప్రధానంగా కూరగాయల ధరలు తగ్గడం వల్లే నవంబర్ రిటైల్ ద్రవ్యోల్బణం తగ్గిందని కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ స్టాటిస్టిక్స్ ఆఫీస్ (ఎన్ఎస్ఓ) విడుదల చేసిన వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) పేర్కొంది. అక్టోబర్ నెలలో ఉన్న 10.87 శాతంగా ఆహార ద్రవ్యోల్బణం.. నవంబర్‌లో 9.04 శాతానికి దిగి వచ్చింది. గతేడాది నవంబర్ నెలలో 8.70 శాతంగా ఆహార ద్రవ్యోల్బణం నమోదైంది. కూరగాయలు, పప్పులు- పప్పు అనుబంధ ఉత్పత్తులు, చక్కెర, ఫలాలు, కోడిగుడ్లు, పాలు-పాల ఉత్పత్తులు, మసాలా దినుసులు, కమ్యూనికేషన్స్, రవాణా, పర్సనల్ కేర్ వస్తువుల ధరలు గణనీయంగా తగ్గాయని ఎన్ఎస్ఓ తెలిపింది. గత జూలై-ఆగస్టుల్లో 3.6 శాతంగా ఉన్న రిటైల్ ద్రవ్యోల్బణం.. సెప్టెంబర్ నెలలో 5.5, అక్టోబర్ కల్లా 6.2 శాతానికి చేరుకున్నది. గతేడాది సెప్టెంబర్ ద్రవ్యోల్బణం కంటే 2024 అక్టోబర్ ద్రవ్యోల్బణం చాలా ఎక్కువ. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 4.8 నుంచి 4.5 శాతానికి తగ్గుతుందని గత వారం ఆర్బీఐ అంచనా వేసింది. అయితే డిసెంబర్ త్రైమాసికంలో ఆహార వస్తువుల ధరలు పెరగకుండా ఉండాలంటే ఆహార వస్తువులపై ధరల ఒత్తిళ్లను నియంత్రించాలని నిపుణులు సూచిస్తున్నారు.

# పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల సేవలకు గుర్తింపే జాతీయ స్థాయి అవార్డు

**– రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**



తొలిఅడుగు, పాల్వంచ, డిసెంబర్ 12 : పాల్వంచలోని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది రోగులకు సకాలంలో సేవలు అందిస్తున్నారని, వారి సేవలను గుర్తించిన ప్రభుత్వం జాతీయ స్థాయిలో సర్టిఫికెట్ తో ప్రశంసించిందని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, %ణజమీా% చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి జాతీయ స్థాయిలో గుర్తింపు లబించడాన్ని హర్షిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, కొత్వాల నాయకత్వంలో వైద్యులను ఘనంగా సన్మానించారు. గురువారం కాంగ్రెస్ నాయకులు ఆసుపత్రికి వెళ్ళి ఆసుపత్రి డాక్టర్ సోమరాజు దొర, సూపరింటెండెంట్ మెడికల్ ఆఫీసర్ రాంప్రసాద్ లతో పాటు పలువురు డాక్టర్లును సన్మానించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ వైద్యులు దేవుళ్లతో సమానమని, రోగుల ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత డాక్టర్లదేనన్నారు. వైద్య సేవలు పట్టణ ప్రాంతాలకే కాకుండా గ్రామీణ ప్రాంతాలకు విస్తరింపచేయాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమాల్లో కొత్వాల తోపాటు పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, యూత్ కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షులు పైడిపల్లి మహేష్, మెలిగ మహేష్, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, కాపర్తి వెంకటాచారి, గంధం నర్సింహారావు, మస్నా శ్రీనివాస్, ఉండేటి శాంతివర్ధన్, ప్రసాద్, మల్లేష్, దేవా, రాము, తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గం - రాజా మార్గం

**జాతీయ మెగా లోక్ అధాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి : టేక్మాల్ ఎస్సై రాజేష్**




తొలి అడుగు, టేక్మాల్, డిసెంబర్ 12 : ఈ నెల 14వ తేదీ వరకు జగిగే జాతీయ మేఘ లోక్ అధాలత్ అందరూ సద్వినియోగం చేసుకొని టేక్మాల్ ఎస్సై రాజేష్ అన్నారు అనంతరం ఆయన పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, భావితరం భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, పెట్టీ కేసులు ( డ్రైవింగ్ లైసెన్స్ లేని, మైనర్ డ్రైవింగ్ , నంబర్ ప్లేట్ సరిగా లేని వాహనాలు జప్తు చేసిన కేసులు, రాంగ్ సైడ్ డ్రైవింగ్ కేసులు మొదలైనవి ) ఎక్కువ చాలాన్లు పెండింగ్ ఉన్న కేసులను రాజి చేసుకోవాలని, పై ట్రాఫిక్ పోలీసు సంబంధిత కేసులతో పాటు ఈ లోక్ అదాలత్ లో పాత కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి పంపకాలు, భార్య భర్తల పంచాయితీలు, బ్యాంక్ రికవరీలు, చెక్ బౌన్స్ కేసులు, కొట్లాటలు, రోడ్ ఆక్సిడెంట్స్ కేసులు,పేకాట, ఎక్సైజ్ కేసులు , దొంగతనం కేసులు, కూడా సామరస్యంగా పరిష్కరించుకోచన్నారు. పంతాలకు పోకుండా మానసిక ప్రశాంతత కొరకై రాజి మార్గం ఉత్తమైనది. సమస్యలను సమస్యలుగా కాకుండా, పరిష్కారాల దిశగా ఆలోచన చేయాలని ఇట్టి లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారం కోసం ఏవైనా సందేహాలు ఉన్న స్థానిక టేక్మాల్ పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించవచ్చని అన్నారు.

# సిద్దిపేట జిల్లాకు పూర్తి స్థాయి ఈడిని నియమించండి



తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 12 : తెలంగాణ ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం తో హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని ఎస్సీ కార్పోరేషన్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు కాంగ్రెస్ నాయకులు.ఈ సంధర్బంగా ఆయనను శాలువాలతో సత్కరించి పుష్పగుచన్ని అందజేశారు.సిద్దిపేట జిల్లా ఎస్సీ కార్పోరేషన్ కు పూర్తి స్థాయి ఈడి ని నియమించాలని కోరారు.దుబ్బాక నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న ఎస్సీ కార్పోరేషన్ సబ్సిడీ రుణాలు త్వరితగతిన అందించేవిధంగా చొరవ చూపాలని

ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతంను కోరారు.దీనికి సానుకూలంగా స్పందించిన ఆయన దుబ్బాక నియోజకవర్గ ఎస్సీ కుటుంబాలకు లబ్ధిచేకూరేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ మండల ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి, రాంపూర్ తాజా మాజీ సర్పంచ్ కాశబోయిన భాస్కర్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు సిందం శశికాంత్, టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి తదితరుల ఉన్నారు.

# జియో న్యూఇయర్ వెల్‌కం ప్లాన్..




తొలిఅడుగు, డెస్క్ : గత జూలైలో భారీగా టారిఫ్ చార్జీలు పెంచిన దేశీయ టెలికం సంస్థలు రిలయన్స్, భారతీ ఎయిర్ టెల్.. తాజాగా కస్టమర్లను ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. అందులో భాగంగా న్యూఇయర్ వెల్‌కం ప్లాన్ తెచ్చింది రిలయన్స్ జియో. కేవలం జియో యూజర్ల కోసం ఎక్స్‌క్లూజివ్ బెనిఫిట్లు కల్పిస్తూ తీసుకొచ్చింది. పార్ట్‌నర్ డిస్కౌంట్స్ తోపాటు ఖర్చు తక్కువతో కనెక్టివిటీ అవకాశం కల్పిస్తోంది. 2025 ప్రారంభం నేపథ్యంలో రూ.2,025 రీచార్జి ప్లాన్ తెచ్చింది. దీర్ఘకాలిక యూజర్లకు ఆకర్షణీయ ప్లాన్ ఇది. నెలవారీగా రూ.349 రీచార్జీ ప్లాన్ కు సమానం కాగా, రూ.468 పొదుపు చేయొచ్చు. ఈ నెల 11 నుంచి జనవరి 11 వరకూ ఈ 'న్యూ ఇయర్ ప్లాన్ వెల్‌కం ప్లాన్' లభ్యం అవుతుంది.

# పలు అభివృద్ధి పనులను పరిశీలించిన పురపాలక చైర్మన్ ఏడ్మ సత్యం:



తొలిఅడుగు, కల్వకుర్తి, డిసెంబర్ 12 : కల్వకుర్తి పట్టణంలో పలు కాలనిలో అభివృద్ధి పనులను పరిశీలించి కాంటాక్టర్ అడిగి తెలుసుకున్నారు. అదేవిదంగా కాలనిలలో చేపడుతున్న పనులను నాణ్యత తగ్గకుండా చూడాలని పలు సూచనలు చేశారు.పురపాలక లో వివిద ఏరియాలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన పురపాలక చైర్మన్ ఎద్మ సత్యం.పురపాలక పరిధిలోని వార్డు నెం. 3, 6, 17 లలో వివిద ఏరియాలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పురపాలక చైర్మన్ ఎద్మ సత్యం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులలో నాణ్యత లోపించకూడదని కాంట్రాక్టర్ కు పలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మహమ్మద్ షాహెద్, 3 వ వార్డు కౌన్సిలర్ సూర్య ప్రకాష్ రావు, 17 వ వార్డు కౌన్సిలర్ ఏజాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మసూజ్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, సిఎచ్ సతీష్, లింగారెడ్డి, చంద్ర శేఖర్, సంతోష్ రెడ్డి, భీమయ్య, శివ, అసిస్టెంట్ ఇంజనీర్ షబ్బీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం:

తొలిఅడుగు, కల్వకుర్తి, డిసెంబర్ 12 కల్వకుర్తి నియోజకవర్గం : లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో కడ్తాల బస్టాండ్ ఆవరణలో శ్రీమతి జూలూరి రాజేశ్వరి జన్మదిన సందర్భంగా ఏర్పాటుచేసిన అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రోగ్రాం కోఆర్డినేటర్ లైన్స్ క్లబ్ మాజీ గవర్నర్ జి. చెన్న కిషన్ రెడ్డి ప్రారంభించారు. పేదవారి ఆకలి తీర్చడమే లైన్స్ క్లబ్ లక్ష్యమని ఆయన అన్నారు. బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసే అన్న ప్రసాదం వల్ల బాటసారులు, ప్రయాణికులు, ఆకలితో అలమటిస్తున్న పేదలకు ఎంతో దోహదపడుతుందని అన్నారు, సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న క్లబ్ సభ్యులను ఆయన అభినందించారు. పేదవారికి సేవా చేయడం కోసం లైన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఏర్పడిందని జి. చెన్న కిషన్ రెడ్డి అన్నారు. లైన్స్ క్లబ్ ద్వారా చేపట్టే సేవా కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మానవసేవయే మాధవ సేవ అని ఆయన పిలుపునిచ్చారు. శిబిరాన్ని సందర్శించిన మాజీ గవర్నర్ జూలూరి రమేష్ బాబు మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ఆమనగల్ ఎల్లప్పుడు పేదవారికి సేవతోపాటు ఉన్నత స్థాయిలో ఉంచేందుకు ప్రతి సభ్యులు కృషి చేయాలని అన్నారు.




అన్న ప్రసాదం శిబిరంలో 450 మందికి అన్న ప్రసాదం అందజేసినట్లు పిఆర్ఓ పాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శి దోనాదుల మహేష్, రాజేందర్ యాదవ్, వేణు పంతులు, చేగూరి వెంకటేష్, పిప్పల వెంకటేష్, ఎల్ఈఓ ప్రెసిడెంట్ తరుణ్ కుమార్, శ్రీను, జట్టు కొండ లక్ష్మయ్య, క్లబ్ పిఆర్ఓ పాషా తదితరులు పాల్గొన్నారు.

# భారత్ మార్కెట్లోకి వివో ప్రీమియం ఫోన్లు..




తొలిఅడుగు, డెస్క్ : ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ వివో తన వివో ఎక్స్200 , వివో ఎక్స్200 ప్రో ఫోన్లను గురువారం భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. వివో ఎక్స్ 200ప్రో ఫోన్‌లో వీ3ం ఇమాజిన్ చిప్‌తోపాటు రెండు ఫోన్లలోనూ ట్రిపుల్ రేర్ కెమెరా సెటప్ ఉంటుంది. వివో ఎక్స్200 ఫోన్ లో 5800 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ, వివో ఎక్స్200 ప్రో ఫోన్ లో 6000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ ఉంటుంది. గత అక్టోబర్ నెలలో చైనా మార్కెట్లో ఈ ఫోన్ ఆవిష్కరించారు.

# కసిరెడ్డి నారాయణరెడ్డికి తెలంగాణ క్యాబినెట్లో స్థానం కల్పించాలి

**– కేఎస్ ఆర్ సేవ దళం అధ్యక్షులు మెకానిక్ బాబా :**

తొలిఅడుగు, కల్వకుర్తి, డిసెంబర్ 12 కల్వకుర్తి నియోజకవర్గం : తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ అనంతరం ఏర్పాటైన టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రెండు పర్యాయాలు ఉమ్మడి శాసనమండలి సభ్యులుగా తెలంగాణరాష్ట్ర లైబ్రరీ.పిటిషన్.కమిటీ సభ్యులుగా రంగారెడ్డి జిల్లా వైద్య.విద్యాశాఖ సభ్యులుగాపనిచేసి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వహాయంలో కల్వకుర్తి శాసనసభ్యులుగా గెలుపొందిన మన ప్రియతమ నేత,బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి కసిరెడ్డి నారాయణ రెడ్డి ఎమ్మెల్సీగా ఉమ్మడి జిల్లాలోని నియోజకవర్గాలతో పాటు పుట్టిపెరిగిన సొంత నియోజకవర్గఅభివృద్ధే సంకల్పంగా ముందుకు సాగుతున్న నిస్వార్థ నేత బ్రిల్లియంట్ విద్యాసంస్థల అధినేతగా ,పేదల కష్టాలు తెలిసిన రైతు బిడ్డగా తనదైన గుర్తింపు పొందిన కసిరెడ్డి కి తెలంగాణ ప్రభుత్వ క్యాబినెట్లో విద్యాశాఖ మంత్రిగా స్థానం కల్పించాలని కెఎస్ఆర్ సేవాదళం తరపున గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి కి మనవి చేస్తున్నాము నిరంతరం పరుల హితానికే పాటుపడే



కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి మంత్రివర్గంలో స్థానమివ్వడం వల్ల ఉమ్మడి జిల్లాలోనే వెనుకబడ్డ ప్రాంతమైన కల్వకుర్తి అన్నివిధాల అభివృద్ధి చెందుతుంది. తెలంగాణ క్యాబినెట్ విస్థరణ జరుగుతున్న నేటి తరుణంలో ముఖ్యమంత్రి కసిరెడ్డి కి అవకాశం కల్పించాలని కోరారు.

# ఆత్మగౌరవ సభను విజయవంతం చేద్దాం

**– కోకాపేట్ లో రాష్ట్ర కురుమ సంఘం భవనము హాస్టల్ ఆత్మ గౌరవ భవనం ప్రారంభోత్సవం**

తొలిఅడుగు, హత్నూర, డిసెంబర్ 12 : కోకాపేట్ లో రాష్ట్ర కురువ సంఘం భవనం కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దిరామయ్య మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి శ్రీ హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ శ్రీ ఎమ్మెల్సీ ఎగే మల్లేశం రాష్ట్ర కురుమ సంఘం పెద్దలు నాయకులు కురుమ సోదరులు కురుమ సంఘం నాయకులు పెద్ద ఎత్తున తరలి రావడం జరుగుతున్నారు .కాబట్టి హత్నూర మండలంలోని అన్ని గ్రామాల నుండి కురుమలు పెద్ద ఎత్తున ఆత్మగౌరవ భావన ప్రారంభోత్సవానికి పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని పేర్కొంటూ నేడు హత్నూర మండలంలోని దౌల్తాబాద్ లో నేడు మండలంలోని కురుమ సంఘం నాయకులతో సమావేశం నిర్వహించి వివిధ గ్రామాలను సందర్శించి జన సమీకరణ కోసం కులబాంధవులను కలవడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసు గారి కిష్టయ్య మాస్టారు కురుమ సంఘం నాయకులు అచ్చిని శ్రీశైలం గౌడిచర్ల శ్రీశైలం కడగొని పాండు తొగరుపల్లి శ్రీశైలం కృష్ణ కొన్యాల శ్రీశైలం బక్క నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# రుక్మద్దీన్ మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు

**– మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**

తొలిఅడుగు, కల్వకుర్తి, డిసెంబర్ 12 కల్వకుర్తి : జీడిపల్లి గ్రామ పంచాయతీ కి చెందిన రుక్మద్దీన్ మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు అని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. కల్వకుర్తి మండల పరిధిలోని జీడిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రుక్మిద్దీన్ గత వారం రోజుల కింద గుండెపోటుతో మరణించారు ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ జీడిపల్లి గ్రామానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి 10000/– రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రుక్మ దిన్ గ్రామ సర్పంచిగా ఎన్నో సేవలు అందించాడు గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేశాడు అంతేకాక రుక్మద్దీన్ సేవలను గుర్తించి మండల కోఆప్షన్ సభ్యునిగా అవకాశం ఇచ్చామని తెలిపారు. ఆయన మరణించడం బాధాకరమని తెలిపారు. వారి వెంట టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు భావనల మధు, కో ఆప్షన్ మేంబర్ మనోహర్ రెడ్డి, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, ఉప సర్పంచ్ కాజా,మాజీ ఎంపిటిసి మల్లేష్ యాదవ్,టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు వట్టెపుకిషోర్, తాండ్ర తిరుపతి, వట్టేపుగణేష్ తదితరులు ఉన్నారు.



# నేడు కాదులూరు లో కుస్తీ పోటీలు



తొలి అడుగు, టేక్మాల్, డిసెంబర్12 : మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని కాదులూరు గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి ఐదు రోజుల ఉత్సవాలలో భాగంగా ప్రతి ఏటా నిర్వహించే కుస్తీ పోటీలను పురస్కరించుకొని నేడు 13వ తేదీ శుక్రవారం రోజున శ్రీ మల్లికార్జున స్వామి అనుగ్రహంతో ఉదయం 11: 30 నిమిషాలకు కుస్తీ పోటీలు ప్రారంభిస్తారు. కొబ్బరికాయ కుస్తీ మొదలుకొని చివరి కుస్తీ ఐదు తులాల వెండి కడియం నగదు బహుమతి వరకు కుస్తీ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు గ్రామ యువకులు, గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు, తెలిపారు. కావున వివిధ ప్రాంతాల నుంచి వచ్చే మల్లయోధులు అధిక సంఖ్యలో ఈ కుస్తీ పోటీలలో పాల్గొని ఈ ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## శతజయంతి ఉత్సవాలు విజయవంతం చేయాలి

### -రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు చందు యాదవ్




తొలిఅడుగు శేరిలింగంపల్లి: సీపీఐ పార్టీ శతజయంతి వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని సీపీఐ పార్టీ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు చందు యాదవ్ అన్నారు. గురువారం శేరిలింగంపల్లి లోని ఇనార్బిటల్ మాల్ లో సీపీఐ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వ నమోదు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడారు. సీపీఐ పార్టీ శతవార్షికోత్సవ వేడుకలు విజయవంతం చేయాలన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో చేసిన ప్రజాపోరాటాలను గుర్తు చేసుకుంటూ... భవిష్యత్తులో ప్రజల కోసం చేయబోయే పోరాట ప్రణాళిక తదితర అంశాలపై చర్చించడం జరుగుతుందన్నారు. సీపీఐ పార్టీ ఎప్పుడు ప్రజా, కార్మిక, కర్షకుల కోసం అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు. ఈ వార్షికోత్సవ వేడుకలకు అధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు తుపాకుల రాములు, కార్యదర్శి వెంకటయ్య, పర్వతాలు, సుబ్బారావు, నరేష్, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి రైఫిల్ షూటింగ్ పోటీలకు సంస్కృతి గ్లోబల్ స్కూల్ విద్యార్థులు




తొలి అడుగు పరవాడ డిసెంబర్ 12 : నవంబర్ నెలలో జరిగిన సౌత్ జోన్ రైఫిల్ షూటింగ్ పోటీలలో ప్రతిభ కనబర్చిన సంస్కృతి గ్లోబల్ స్కూల్ విద్యార్థులు ఎస్. సురేంద్ర, సాయి రవి , వి.భాను, పి.అక్షయ్,పి. జస్వంత్,ఎన్.నిష్టణ విదూషి ఈ నెల13 నుండి జనవరి 05 వ తారీకు వరకు ఢిల్లీ మరియు భోపాల్ లో నేషనల్ రైఫిల్ షూటింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నిర్వహిస్తున్న 67 వ జాతీయ రైఫిల్ షూటింగ్ పోటీలలో పాల్గొంచున్నారని పాఠశాల కోచ్ రామ్మోహన్ రావు తెలిపారు. వీరిని అభినందనలు తెలిపిన సంస్కృతి గ్లోబల్ స్కూల్ సీఈఓ కె.నిశాంత్ జాతీయ స్థాయి లో కూడా రాణిచాలని ఆకాంక్షిచారు.

## చిన్నారి వైద్యానికి 50 ఆర్థిక సాయం

### తపస్ విద్యా సంస్థ చైర్మన్



తొలి అడుగు జంగారెడ్డిగూడెం డిసెంబర్ 12: ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన ప్రముఖ యువ చార్టెడ్ అకౌంటెంట్ తపస్ విద్యా సంస్థ చైర్మన్ మరియు రోటరీ క్లబ్ అసిస్టెంట్ దాకారపు కృష్ణ మరోసారి తమ దాతృ హృదయం చాటుకున్నారు. వివరాల్లోకెళ్తే ఏలూరు జిల్లా టీ నర్సాపురం మండలం, అప్పలరాజు గూడెం గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ బొల్లా సాయి కుమార్తె అన్నం ఉడుకుతూ ఉన్న సందర్భంలో ఇంటిలో ఆడుకుంటూ ప్రమాదవ శాత్తు ఉడుకుతున్న అన్నంలో చెయ్యి పెట్టడంతో తీవ్రంగా గాయపడిన నేపథ్యంలో ఆర్థికంగా తగినంత స్థితి లేని ఆ నిరుపేద కుటుంబం యొక్క ఆవేదన దాకా రపు కృష్ణ దృష్టికి రావడంతో తక్షణ స్పందించి విజయవాడలో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారిని పరామర్శించి తమ వ్యక్తిగత వితరణగా 50వేల రూపాయలు వైద్య ఖర్చు నిమిత్తం తల్లిదండ్రులకు గురువారం విజయవాడ వెళ్లి దాకారపుకృష్ణ అందజేశారు. చిన్నారి పరిస్థితిని సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకొని తక్షణసాయంగా 50,000 వ్యక్తిగతంగా అందించామని వైద్యం పూర్తయి ఇంటికి వచ్చిన తర్వాత జరిగే తదనంతరం చికిత్స కోసం సహకారం కోరుతూ జంగారెడ్డిగూడెం మమత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యంతో మాట్లాడమని ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు ఆస్పత్రి యాజమాన్యం ముందుకు వచ్చారని దాకర కృష్ణ తెలిపారు. దాతృత్వ హృదయంతో చూపిన దాకా కృష్ణకు బొల్లా సాయి దంపతులు ధన్యవాదాలు తెలిపారు.

## విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే జీఎంఆర్



తొలిఅడుగు పటాన్ చెరు: సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా విజేతలకు బహుమతులు పంపిణీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్యమే మహాభాగ్యమని, విద్యార్థి దశనుండే క్రీడల పై ఆసక్తి పెంపొందించుకోవాలని కోరారు. మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన వారిని జిల్లాస్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. క్రీడల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరి, ఎమ్మార్వో రంగారావు, సీఐ వినాయక్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా పండుగ సాయన్న వర్ధంతి




తొలిఅడుగు పటాన్ చెరు: పఠాన్ చేరు చిట్కూల్ గ్రామంలో పండగ సాయన్న వర్ధంతిని పురస్కరించుకొని మత్స్యభవనంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ పాల్గొన్నారు. సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ నిజాం రజాకర్లకు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి పేద ప్రజల కడుపు నింపిన పోరాటయోధుడు పండగ సాయన్న అని అన్నారు. అనంతరం మాట్లాడుతూ పేద ప్రజలు ఆకలితో అలమటించకూడదని భూస్వాముల నుంచి ఆహార ధాన్యాలు దోచి పేద ప్రజల కడుపు నింపిన మహనీయుడని కొనియాడారు. ఆకలితో అల్లాడుతున్న గ్రామాలలో పండగ సాయన్న అడుగు పెడితే వారి కడుపు నిండి పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చిన ఘనత వల్లే సాయన్న కు పండగ సాయన్న అని పేరు వచ్చిందన్నారు. ముదిరాజ్ కులంలో పుట్టిన ఈ మహనీయుడు బంధుక్ ఎత్తి రజాకర్ల అన్యాయాలను ఎదిరించి ఎదురొడ్డి బహుజనులకు అండగా నిలిచాడని గుర్తు చేశారు.

## ఏ సీజన్ లోనైనా చియా సీడ్స్ మంచివే..

తొలిఅడుగు, ఆరోగ్యం :చియా విత్తనాలు నేటి జనరేషన్ కు ఓ సూపర్ ఫుడ్ అని చెప్పవచ్చు. చియా గింజలను తీసుకోవడం వలన జీర్ణక్రియ మెరుగుపడుతుంది. అంతేకాదు ఈ చియా సీడ్స్ బరువు తగ్గడంలో సహాయపడతాయి. అయితే చియా విత్తనాలను తినేవారు ఎలా తినాలి అనే విషయంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి. అదే సమయంలో చియా సీడ్స్ ను కొన్ని రకాల ఆహార పదార్థాలతో తినడం వలన లాభం కంటే నష్టమే ఎక్కువ. ఈ రోజు చియా సీడ్స్ నుజ్ ఏయే పదార్థాలతో తినకూడదో నిపుణులు చెప్పిన సలహాని తెలుసుకుందాం. ఆరోగ్యంగా ఉండేందుకు మనం రోజూ తినే ఆహారంలో పండ్లు, కూరగాయలతో పాటు డ్రై ఫ్రూట్స్‌ను చేర్చుకుంటాము. ముఖ్యంగా కరోనా వైరస్ వెలుగులోకి వచ్చిన తర్వాత తినే ఆహారం పట్ల కేరింగ్ పెరిగిందని చెప్పవచ్చు. అలాంటి ఆరోగ్యకరమైన వాటిల్లో ఒకటి చియా విత్తనాలు. వీటిని బరువు తగ్గడం కోసం ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. వేసవి, శీతాకాలం అనే తేడా లేదు.. ఏ సీజన్ లో అయినా తినే ఆహారంలో చియా గింజలను చేర్చుకోవచ్చు. వీటిని తినడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అందుకనే వీటిని సూపర్ ఫుడ్ కేటగిరీలో ఉంచారు. అయితే చియా విత్తనాలను తినడానికి కూడా ఒక పద్ధతి ఉంది.

## చవకగా దొరికే ఈ వస్తువుతోనే మీ ముఖాన్ని మెరిపించేయండి..

తొలిఅడుగు, ఆరోగ్యం :అందంగా ఉండాలని ప్రతీ ఒక్కరు కోరుకుంటారు. నిజం చెప్పాలంటే అందంగా ఉండటం అనేది ఒక ఆర్ట్. అందంగా కనిపించాలంటే చాలా శ్రమ పడాలి. కేవలం ముఖానికి క్రీములు రాస్తే సరిపోదు. చాలా కష్ట పడాలి. మీరు తినే ఆహారంతోనే 70 శాతం అందాన్ని సొంతం చేసుకోవచ్చు. చాలా మంది అందం అంటే ఖరీదైన క్రీములు రాసుకోవడం, బ్యూటీ పార్లర్స్‌కి వెళ్లడం అనుకుంటారు. కానీ ఆహారంతోనే చాలా వరకు మీ అందాన్ని రెట్టింపు చేసుకోవచ్చు. శరీరం ఆరోగ్యంగా ఉంటే.. మీరు లోపలి నుంచి మరింత అందంగా కనిపిస్తారు. అందాన్ని పెంచుకోవడానికి ఇప్పటికే ఎన్నో రకాల చిట్కాలు తెలుసుకున్నారు. సరదగా మనం తినే సోంపుతో కూడా అందాన్ని పెంచుకోవచ్చని మీకు తెలుసా! మనకు ఎంతో చవకగా లభించే సోంపుతోనే ఎంతో గ్లోయింగ్ స్కిన్‌ని పొందవచ్చు. సోంపుతో చేసే ఈ ప్యాక్ వేసుకుంటే.. చర్మం అందం పెరుగుతుంది. మరి చర్మ అందాన్ని పెంచే ఆ ప్యాక్ ఎలా తయారు చేస్తారో ఇప్పుడు తెలుసుకుందాం.చర్మ అందాన్ని పెంచడంలో సోంపు ఎంతో హెల్ప్ చేస్తుంది. చర్మ ఛాయని మెరుగు పరుస్తుంది. పింపుల్స్‌ని కూడా తగ్గించగలదు. మచ్చలు, పిగ్మెంటేషన్ సమస్యను కూడా కంట్రోల్ చేస్తుంది. చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుంచి వచ్చే డ్యామేజ్ నుంచి రక్షిస్తుంది. చర్మ కణాలపై పేరుకు పోయిన మృత కణాలను తొలగించి.. లైట్నింగ్ పెంచుతుంది. యాంటీ ఏజింగ్ క్రీమ్స్‌లో కూడా సోంపు వాడతారు.

# జనగామ పట్టణంలో ఫుట్ పాత్ (మోరీల) పైఅక్రమ నిర్మాణాలు తొలగించాలి

**– సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్**




తొలిఅడుగు, జనగామ, డిసెంబర్ 12 : జనగామ పట్టణంలో ఫుట్ పాత్ పై మరియు మోరీల పైన అక్రమంగా చేపట్టిన నిర్మాణాలను తొలగించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ సంబంధిత అధికారులను కోరారు. గురువారం 16 వార్డు సంజయ్ నగర్ శాఖ సమావేశం కొడిజాల అంజమ్మ అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ జనగాం పట్టణంలో మెయిన్ రోడ్ లో ఉన్న వ్యాపార సముదాయాలలో షాపుల యాజమాన్యాలు అక్రమంగా ఫుట్ పాత్ ల పైన నిర్మాణాలు చేపట్టి డబ్బాలు నిర్మించుకొని ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారు అని అన్నారు. స్థానిక మున్సిపల్ కమిషనర్ మరియు పోలీస్ సిబ్బంది వాటిని తొలగించాలని అన్నారు. హైదరాబాద్ రోడ్డు సూర్యాపేట రోడ్డు సిద్దిపేట రోడ్డు రైల్వే స్టేషన్ రోడ్డు మరియు ఎస్ఎస్ వైన్ షాప్ సూర్యాపేట రోడ్ లో గల డబ్బాలను తక్షణమే తొలగించాలని అన్నారు. వర్షాకాలంలో వరదలు వచ్చినప్పుడు మోరీల పైన అడ్డుగా కట్టినటువంటి అక్రమ నిర్మాణాల వల్ల వర్షపు నీరు రోడ్లపై చేరి ఇండ్లలోకి వస్తున్నాయని తద్వారా పట్టణ ప్రజలు అనేక రోగాల బారిన పడి అనారోగ్యాల పాలవుతున్నారు అన్నారు. కావున వెంటనే మున్సిపల్ అధికారులు పట్టణంలో ఉన్న అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను తొలగించి పట్టణ అభివృద్ధి సుందరీ కరణ పద్ధతిలో క్రమ పద్ధతిలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు కల్యాణ లింగం బండ సౌందర్య కళ్యాణం పద్మ కుమ్మగొని రాజు లక్ష్మి అనిత యాదలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# తలకొండపల్లి మండల ముదిరాజ్ ల ఆధ్వర్యంలో మార్కెట్ చైర్మన్ గీత నర్సిహ్మా ముదిరాజ్ కు ఘన సన్మానం:

**– మండల అధ్యక్షుడు పల్లెమోని సుదర్శన్ ముదిరాజ్**



తొలిఅడుగు, కల్వకుర్తి, డిసెంబర్ 12 కల్వకుర్తి నియోజకవర్గం : తలకొండపల్లి మండల కేంద్రంలో ముదిరాజ్ మండల అధ్యక్షుడు పల్లెమోని సుదర్శన్ ఆధ్వర్యంలో సన్మాన సభ ఏర్పాటు చేయడం జరిగింది ఆమనగల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా గీత నరసింహ ముదిరాజ్ ఎన్నికైన సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఒక ముదిరాజ్ బిడ్డకు చైర్మన్ గా ఎన్నికైనందుకు తలకొండపల్లి మండల ముదిరాజులు ఈ కార్యక్రమాన్ని జరపడం జరిగింది ఈ సందర్భంగా ముదిరాజుల ఐక్యత గా ఉండాలని సభను ఉద్దేశించి మార్కెట్ చైర్మన్ గీతా నరసింహ ముదిరాజ్ మాట్లాడారు మండలంలో ముదిరాజులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమాన్ని వచ్చేసిన తలకొండపల్లి గ్రామ అధ్యక్షుడు బోలా బాలయ్య మండల ప్రధాన కార్యదర్శి పుట్ట పాండు తాలూకా ప్రధాన కార్యదర్శి పద్మ అనిల్ మండల మండల కార్యదర్శి నూకం మహేష్ యూత్ అధ్యక్షులు పుట్ట నాగరాజు ముదిరాజ్ సంఘం పెద్దలు నూకం శేఖర్ సానముని పాండు వెల్జాల్ సొసైటీ అధ్యక్షులు బాలకృష్ణయ్య మాజీ సర్పంచ్ భక్తి కుమార్ చంద్రధన బక్కి రాఘవేందర్ ఈసారి బాలకృష్ణ నూకం శివ సొసైటీ అధ్యక్షులు ఈ యాదయ్య కె చెన్నకిష్టయ్య చవిటి రవికుమార్ ముదిరాజ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మె




తొలి అడుగు, జనగామ, డిసెంబర్ 12 : తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 33 జిల్లాలలో తలపెట్టిన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సమగ్ర శిక్ష ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు తాడూరు రమేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రారంభించడం జరిగింది ఈ యొక్క సమ్మె లో భాగంగా డి పి ఓ స్టాఫ్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల స్పెషల్ ఆఫీసర్లు, పిజిటీలు, సీఆర్టీలు నాన్ టీచింగ్ స్టాఫ్,యు ఆర్ ఎస్ ఉపాధ్యాయులు, ఎంఆర్సి లో పనిచేసే ఎమ్ ఐ ఎస్ కోఆర్డినేటర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, మెసెంజర్లు. కాంప్లెక్స్ స్థాయిలో పనిచేసే క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు, పాఠశాల స్థాయిలో పార్ట్ టైం టీచర్లు అందరూ పాల్గొనడం జరిగింది. జిల్లాలో 416 మంది ఉద్యోగులు సమ్మెలో పాలుపంచుకుంటున్నారు.

**మా యొక్క ముఖ్యమైన డిమాండ్స్**

సమగ్ర శిక్ష ఉద్యోగులందర్నీ రెగ్యులర్ చేయాలి. అప్పటివరకు అమలు పరచాలి, ప్రతి ఉద్యోగికి జీవిత బీమా 20 లక్షలు ఆరోగ్య బీమా 10 లక్షల సౌకర్యం కల్పించాలి. సమగ్ర శిక్ష ఉద్యోగులకు పదవీర విరమణ బెనిఫిట్స్ కింద 25 ఎక్స్గ్రేషియా అందించాలి. ప్రభుత్వ మరియు విద్యాశాఖ నియామకాల లో వెయిటేజ్ కల్పించాలి. పార్ట్ టైం టీచర్లకు 12 నెలల వేతనం అందించాలని డిమాండ్ చేశారు.

ఈ డిమాండ్ల అన్నిటిని నెరవేరుస్తానని గత సంవత్సరం సమగ్ర శిక్ష ఉద్యోగులు తలపెట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా హనుమకొండ జిల్లాలో అప్పటి పిసిసి అధ్యక్షత హోదాలో ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్రవదిక సమ్మెకు సంఘీభావం తెలియజేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే వంద రోజులలో మీ అందరిని సచివాలయంలో కూర్చోబెట్టి చాయ్ తాగే లోపు మీకు జీవో తీసి అందిస్తానని మాట ఇవ్వడం జరిగింది కానీ ప్రభుత్వ ఏర్పాటయి సంవత్సరం గడుస్తున్నప్పటికీ ఎటువంటి హామీలు నెరవేర్చక పోవడం వల్ల సమగ్ర శిక్ష ఉద్యోగులు అందరూ రోడ్డుపైకి వచ్చి నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నారు. కావున ప్రభుత్వ వెంటనే స్పందించి సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ విద్యాశాఖలో వినీలం చేసి డిమాండ్లన్నీ పరిష్కరించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భైరవని దయాకర్ గోలి రవీందర్ రెడ్డి, గోరంట్ల యాదగిరి, వెంకటేశ్వర్లు, రాణి అన్నపూర్ణ ,రొయ్యల రాజు, మహాలక్ష్మి, రాజశ్రీ, నవీన తదితరులు పాల్గొన్నారు.

# ఒకే ఒక్కడు.. ఈ ఘనతను సాధించిన తొలి వ్యక్తిగా టెస్లా సారథి రికార్డు

న్యూఢిల్లీ, తొలిఅడుగు,: అమెరికా బహుళజాతి ఆటోమోటివ్ దిగ్గజ సంస్థ టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ పేరిట నయా రికార్డు నమోదైంది. ఇప్పటికే ప్రపంచ కుబేరుడిగా విరాజిల్లుతున్న మస్క్.. ఓ అరుదైన ఘనతను సాధించారు. మస్క్ సంపద ఏకంగా 400 బిలియన్ డాలర్ల మార్కును దాటేసింది మరి. ఇప్పటిదాకా ఈ మైలురాయిని ఎవరూ అధిగమించలేదు. దీంతో ఈ రికార్డును సొంతం చేసుకున్న తొలి వ్యక్తిగా మస్క్ నిలిచారు. బ్లూంబర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ తాజా వివరాల ప్రకారం మస్క్ సంపద విలువ 447 బిలియన్ డాలర్లకు చేరింది.

**ట్రంప్‌తో కిక్కు**

ఇటీవలి అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన దగ్గర్నుంచి మస్క్ సంపద క్రమేణా పెరుగుతూపోతూనే ఉన్నది. ఎన్నికల్లో ట్రంప్ కోసం మస్క్ పనిచేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ట్రంప్ గెలుపు.. స్టాక్ మార్కెట్లలో మస్క్‌కు చెందిన కంపెనీల షేర్లకు విపరీతమైన ఊపును తెచ్చిపెట్టింది. ఇక టెస్లా, స్పేస్ఎక్స్ షేర్లలో ర్యాలీ మస్క్ సంపదను అంతకంతకూ పెంచేస్తున్నాయి. పెరిగిన డిమాండ్ నడుమ ఈ షేర్లను ఇన్వెస్టర్లు ఎగబడిమరీ కొనేస్తున్నారు. మస్క్ తన ప్రైవేట్ అంతరిక్ష అన్వేషణ సంస్థ స్పేస్ఎక్స్ షేర్లతో 50 బిలియన్ డాలర్ల సంపదను పెంచుకోగలిగారు. దీనంతటికీ ఇన్‌సైడర్ షేర్ సేల్ కారణమంటున్నారు. ప్రస్తుతం షేర్ ధర 135 డాలర్లదాకా ఉన్నది. ఇంకోవైపు టెస్లా షేర్ల విలువ ఆల్‌టైమ్ హైని తాకింది. ఒక్కో షేర్ 425 డాలర్లు పలుకుతున్నది.

**రెండు రోజుల్లోనే..**

గత నెల రోజుల్లో దాదాపు 136 బిలియన్ డాలర్లు మస్క్ సంపద పెరగగా.. కేవలం రెండు రోజుల్లోనే 58 బిలియన్ డాలర్లు పుంజుకోవడం గమనార్హం. మంగళవారం నాటికి ప్రపంచ కుబేరుల జాబితాలో రెండో స్థానంలో ఉన్న జెఫ్ బెజోస్‌కు, మస్క్‌కు



మధ్య సంపదలో తేడా 140 బిలియన్ డాలర్లే. కానీ గురువారం ఇది 198 బిలియన్ డాలర్లకు పెరిగింది. ప్రస్తుతం అమెజాన్ అధిపతి జెఫ్ బెజోస్ సంపద విలువ 249 బిలియన్ డాలర్లుగా ఉన్నది. ఇక తాజా జాబితా ప్రకారం టాప్-5లో నలుగురు అమెరికన్లే. ఒక్కరే ఫ్రాన్స్ (బెర్నార్డ్ ఆర్నాల్ట్)కు చెందినవారున్నారు. కాగా, గురువారం నాటికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న టాప్-500 శ్రీమంతులతో ఈ జాబితాను బ్లూంబర్గ్ ఇచ్చింది. ఇందులో 26మంది భారతీయులున్నారు.

# ఎంత సక్కగా ఉన్నవే.. కీర్తి సురేష్ పెళ్లి



తొలిఅడుగు,
సినిమా :తాజాగా మహానటి 'కీర్తి సురేష్' పెళ్లి గోవాలోని ఓ ప్రైవేట్ రిసార్ట్‌లో జరిగింది. పెళ్లికి రెండు రోజుల ముందే డిసెంబరు 9న వివాహ వేడుకలు ఆరంభమయ్యాయి. కీర్తి తన చిన్న నాటి మిత్రుడు, వ్యాపారవేత్త 'ఆంటోనీ తట్టిల్'ని పెద్దల అంగీకారంతో పెళ్లి చేసుకుంది. వీరిద్దరి మధ్య 15 ఏళ్ల నుండి ప్రేమాయణం కొనసాగుతుంది. ఈ నేపథ్యంలోనే పలువురు సినీ ప్రముఖులు కీర్తి సురేశ్‌కు అభినందనలు తెలుపుతున్నారు. మరోవైపు ఆమె త్వరలోనే బాలీవుడ్ డెబ్యూ చేయనుంది. దళపతి విజయ్, సమంత జంటగా కలిసి నటించిన కోలీవుడ్ బ్లాక్ బస్టర్ మూవీ 'తేరి' సినిమాని బాలీవుడ్‌లో బేబీ జాన్‌గా రీమేక్ చేయనున్నారు. ఇందులో హీరోగా వరుణ్ ధావన్ నటించనుండగా, సమంత పాత్రని కీర్తి సురేష్ పోషించనుంది.

## సాయి పల్లవి ఆగ్రహం.. గట్టిగా ఇచ్చేసింది..



తొలిఅడుగు, సినిమా : లేడీ పవర్‌స్టార్ సాయి పల్లవి వరుస చిత్రాలతో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం బాలీవుడ్‌లో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న 'రామాయణ'లో సీతగా కనిపించేందుకు సిద్ధమవుతున్నారు. తెలుగులో 'తండేల్' చిత్రం చేస్తున్నారు. అయితే, 'రామయణ' సినిమా కోసం సాయి పల్లవి తన అలవాట్లను మార్చుకున్నారంటూ వస్తోన్న వార్తలపై తాజాగా ఆమె ఘాటుగా స్పందించారు. ఇలాంటి నిరాధారమైన పోస్ట్‌లు పెడితే లీగల్ యాక్షన్ ఎదుర్కొవలసి వస్తుంది అంటూ ట్వీట్ చేశారు. బాలీవుడ్ నిర్మాతలతో కలిసి అల్లు అరవింద్ రామాయణాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. నితేశ్ తివారీ దర్శకత్వంలో 'రామాయణ'గా ఇది రానుంది. ఈ సినిమాలో రాముడిగా రణ్‌బీర్, సీతగా సాయిపల్లవి నటిస్తున్నారు. ఈ సినిమా కోసం ఆమె ఎన్నో అలవాట్లు మార్చుకున్నారని కోలీవుడ్‌లో ఓ ప్రముఖ మీచి?యా సంస్థ వార్తలు ప్రచురించింది.ఈ సినిమా పూర్తయ్యేవరకు సాయి పల్లవి మాంసాహారం మానేశారని, హోటల్స్‌లో కూడా తినడం లేదని, విదేశాలకు వెళ్లేటప్పుడు కూడా వంట వాళ్లను వెంట తీసుకెళ్తున్నారని ఆ వార్తలోని సారాంశం. దీనిపై తాజాగా సాయి పల్లవి స్పందించారు. ఇలాంటి రూమర్స్ రాస్తే ఎంత పెద్ద సంస్థ అయినా లీగల్ యాక్షన్ ఎదుర్కోవాల్సి వస్తుందంటూ ఆమె హెచ్చరించారు. 'నాపై ఎన్నోసార్లు రూమర్స్ వచ్చాయి. అలా వచ్చిన ప్రతిసారీ నేను మౌనంగానే ఉన్నాను. ఎందుకంటే నిజమేంటనేది దేవుడికి తెలుసు. కానీ, మౌనంగా ఉంటున్నానని ఇలాంటి రూమర్స్ తెగ రాస్తున్నారు. ఇప్పుడు ప్రతి స్పందించాల్సిన సమయం వచ్చింది. నా సినిమాల విడుదల, నా ప్రకటనలు, నా కెరీర్.. ఇలా నాకు సంబంధించి ఏవైనా నిరాధారమైన వార్తలు ప్రచుర్తిస్తే.. అది గుర్తింపుపొందిన మీడియా అయినా నేను చట్టబద్ధమైన యాక్షన్ తీసుకుంటాను. ఇన్నాళ్లు సహించాను. ఇకపై ఇలాంటి చెత్త కథనాలను మోసుకెళ్లడానికి నేను సిద్ధంగా లేను' అని రాసుకొచ్చారు. ప్రస్తుతం ఆమె చేసిన ఈ పోస్ట్ వైరల్‌గా మారింది. ఇటీవల అమరన్‌తో హిట్ అందుకున్న సాయి పల్లవి తెలుగులో తండేల్‌లో నటిస్తున్నారు. చందూ మొండేటి దర్శకత్వంలో నాగచైతన్య హీరోగా తెరకెక్కుతున్న చిత్రమిది.

## సుందరవల్లి రాజసం



తొలిఅడుగు,
సినిమా :ఆ మధ్య తెలుగు సినిమాలకు కాస్త బ్రేక్‌నిచ్చిన కన్నడ భామ నభా నటేష్ ప్రస్తుతం బిజీగా మారింది. ఇటీవలే 'డార్లింగ్' సినిమాతో ప్రేక్షకుల్ని పలకరించింది. ఆమె నిఖిల్ సరసన కథానాయికగా నటిస్తున్న తాజా చిత్రం 'స్వయంభూ'. భరత్ కృష్ణమాచారి దర్శకుడు. భువన్, శ్రీకర్ నిర్మాతలు. పీరియాడిక్ వార్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో హీరో నిఖిల్ వారియర్ పాత్రలో కనిపించనున్నాడు. ఇదిలా వుండగా గురువారం కథానాయిక నభా నటేష్ జన్మదినం. ఈ సందర్భంగా సుందరవల్లి అనే పాత్రలో నభా నటేష్ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. కథాగమనంలో సుందరవల్లి పాత్రకు చాలా ప్రాముఖ్యత ఉంటుందని, రాజసం కలబోసిన మహారాణిగా ఆకట్టుకుంటుందని చిత్ర బృందం పేర్కొంది. ప్రస్తుతం 'స్వయంభూ' చిత్రీకరణ జరుపుకుంటున్నది. ఈ చిత్రానికి సంగీతం: రవి బస్రూర్, రచన-దర్శకత్వం: భరత్ కృష్ణమాచారి.









## సర్‌ప్రైజ్ చేసే ఫియర్

తొలిఅడుగు, సినిమా :వేదిక లీడ్‌రోల్ చేసిన సస్పెన్స్ థ్రిల్లర్ 'ఫియర్'. డా.హరిత గోగినేని దర్శకురాలిగా పరిచయం అవుతున్నారు. డా.వంకి పెంచలయ్య, ఏఆర్ అభి నిర్మాతలు. ఈ నెల 14న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. స్క్రిప్ట్‌ని నమ్మి చేసిన సినిమా ఇదని, నాలుగు భాషల్లో సినిమాను విడుదల చేస్తున్నామని, గురువారం నుంచి ప్రీమియర్స్ వేస్తున్నామని నిర్మాత అభి తెలిపారు. 'ఫియర్ స్క్రీన్‌ప్లే ఓరియెంటెడ్ మూవీ. సినిమా అంతా ఒక కాన్సెప్ట్‌తో వెళ్తుంది. విడుదలకు ముందే 70 ఇంటర్నేషనల్ అవార్డ్స్ వచ్చాయి. ఈ సినిమాలో వేదిక డ్యుయెల్ రోల్ చేశారు. వేదిక సహకారం వల్లే సినిమా ఇంత బాగా వచ్చింది. అనూప్ మ్యూజిక్, ఆండ్రూ విజువల్స్ సినిమాకు హైలైట్స్‌గా నిలుస్తాయి. ఫియర్ సినిమాతో ఎన్నో సర్‌ప్రైజ్ ఎలిమెంట్స్ ఉన్నాయి. వాటిని తెరపై చూస్తేనే బావుంటుంది.' అని డైరెక్టర్ హరిత గోగినేని అన్నారు.